# మేడ్చల్ రూరల్ జిల్లా

# బిజెపి సభ్యత్వ సమీక్ష సమావేశం

**కీసర, అక్టోబర్ 30 (నేటి ప్రస్థానం) :** నాగారం మున్సిపల్ పరిధిలో బిజెపి జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు పరిశీలన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీ తన పాత రికార్డులను తానే తిరిగి రాస్తూ ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందింది అన్నారు. స్వచ్ఛందంగా కార్యకర్తలు నమోదు చేసుకోవడం అందులో క్రియాశీలక సభ్యత్వం పొందిన నాయకులు కూడా భారతీయ జనతా పార్టీ లోనే ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువమంది సభ్యులు కలిగి ఉన్నారని తెలిపారు. తెలంగాణలో చూసినట్లయితే మొదటి స్థానంలో మేడ్చల్ జిల్లా ఉంది అందులో నాగారం మున్సిపాలిటీ ముందంజలో ఉందని గుర్తు చేశారు. నాగారం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఇతర మున్సిపాలిటీల కంటే మొదటి స్థానంలో సభ్యత్వ నమోదు చేసేందుకు కార్యకర్తలతో కలిసి ముందంజలో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షకులు అశోక్, మేడ్చల్ కంటెస్టెంట్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి,మేడ్చల్ కన్వీనర్ అమర్,మోహన్ రెడ్డి,బుద్ధి శ్రీనివాస్,జిల్లా సీనియర్ నాయకులు,వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



